ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇథియోపియా పార్లమెంటు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరికొద్ది సేపట్లో ప్రసంగించనున్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం నుండి ఒమన్ లోని మస్కట్ లో రెండు రోజుల పాటు పర్యటిస్తారు.

3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు తమిళనాడులోని వెల్లూరును సందర్శిస్తారు.

4. ఐదు మ్యాచ్ ల టి20 క్రికెట్ సిరీస్ లో భాగంగా, భారత్, దక్షిణాఫ్రికాల మధ్య నాలుగో మ్యాచ్ ఈరోజు అటల్ బిహారీ వాజ్ పేయ్ ఏకానా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.

**MODI ETHIOPIA VISIT (EARLY)**

ఇథియోపియా పార్లమెంటు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరికొద్ది సేపట్లో ప్రసంగించనున్నారు. ప్రధానమంత్రి ఆ దేశంలో రెండు రోజుల పర్యటనలో ఉన్నారు. భారత్, ఇథియోపియా తమ చారిత్రక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయి కి పెంచుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న అడ్డిస్ అబాబాలో ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ అలీతో విస్తృత చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాలు, పరస్పర ఆసక్తి ఉన్న అంశాలపై ఇరువురు నాయకులు చర్చించారు. 'వ్యూహాత్మక భాగస్వామ్యం ' స్థాయికి తమ దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకోవడం, కస్టమ్స్ సహకారం ,

ఇథియోపియా విదేశాంగ మంత్రిత్వ శాఖలో డేటా సెంటర్ ఏర్పాటు, UN శాంతి పరిరక్షక శిక్షణ సహకారం, G20 కింద రుణ పునర్నిర్మాణం, మరిన్ని ICCR స్కాలర్‌షిప్‌లు, ఇథియోపియన్ల కోసం AI షార్ట్ కోర్సులు వంటి ఎనిమిది అవగాహన ఒప్పందాలపై కూడా రెండు దేశాలు సంతకం చేశాయి. ద్వైపాక్షిక చర్చల ఫలితాల గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి సుధాకర్ దలేలా మాట్లాడుతూ... భారత్, ఇథియోపియా విద్య , డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల రంగంలో అనుబంధం పట్ల ప్రత్యేక ఆసక్తిని కలిగి ఉన్నాయని అన్నారు.

**BYTE**

ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఇథియోపియా ప్రధానమంత్రి డాక్టర్ అబీ అహ్మద్ అలీ ఇథియోపియా అత్యున్నత పురస్కారం 'ది గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా 'ను ప్రదానం చేశారు.

**NSD**

**SHAH- PM WISH**

ఇథియోపియా అత్యున్నత పురస్కారం , గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియాను అందుకున్నందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి మోడీ రాజనీతిజ్ఞతకు ఒక పర దేశం నుండి అందిన 28వ ప్రశంసా పురస్కారం ఇది అని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఇది ప్రపంచ దౌత్యంలో భారత్ కు పెరుగుతున్న గౌరవ స్థాయిని సూచిస్తుందని అన్నారు.

**NADDA WISH-PM**

ఇథియోపియా అత్యున్నత పురస్కారం తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని సత్కరించడం పట్ల కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి , సీనియర్ బీజేపీ నాయకులు జగత్ ప్రకాష్ నడ్డా అభినందనలు తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గొప్ప గౌరవ క్షణం అని ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో నడ్డా పేర్కొన్నారు.

**NSD**

## PM VISIT OMAN

భారత్, ఒమన్ 70 ఏళ్ల దౌత్య సంబంధాలు, శతాబ్దాల నాటి వ్యక్తిగత సంబంధాల సందర్భంగా ఈ సాయంత్రం నుండి మన్‌లోని మస్కట్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన ప్రారంభమవుతుంది. మరింత అభివృద్ధి కోసం కలిసి పనిచేయడానికి ఇరు దేశాల సంబంధాలను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుంది. ఇరు దేశాలు అన్ని విధాల ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నాయి . ఈ ముప్పును ఎదుర్కోవడానికి రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఒమన్‌లోని భారత రాయబారి జి.వి. శ్రీనివాస్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... డిసెంబర్ 2023లో ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ మన దేశంలో పర్యటించినప్పుడు విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో , ఉగ్రవాదాన్ని ఖండిస్తూనే , ఇరు దేశాలు ఎలాంటి పరిస్థితుల్లోను ఉగ్రవాద చర్య లకు మద్దతు ఉండదని అంగీకరించా యి. ఈ ముప్పును ఎదుర్కోవడానికి సహకారాన్ని పెంపొందించుకోవడానికి వారు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

**NSD**

## PRESIDENT--SOUTHERN-SOJOURN

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు తమిళనాడులోని వెల్లూరును సందర్శించనున్నారు. ఆమె శ్రీపురం స్వర్ణ దేవాలయంలో దర్శనం చేసుకుని , హారతి కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్రపతి ఆలయ ప్రాంగణంలో ధ్యాన మండపాన్ని ప్రారంభించి, ఒక మొక్కను నాటుతారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి, కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ వెల్లూరులో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. డిసెంబర్ 16 నుండి 22వ తేదీ వరకు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సహా దక్షిణ రాష్ట్రాలలో ఆమె చేపట్టే వారం రోజుల పర్యటనలో ఈ పర్యటన ఒక భాగం.

**NSD**

## VB-G RAM G BILL

లోక్‌సభలో ప్రవేశపెట్టిన వికసిత భారత్ –రోజ్‌గార్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) విబి –జి రామ్ జి బిల్లు, 2025, గ్రామీణ కుటుంబాలకు ఏటా 125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీని ప్రతిపాదించింది. ఈ బిల్లును కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న ప్రవేశపెట్టారు. బిల్లును ప్రవేశపెడుతూ , మహాత్మా గాంధీ ఆత్మనిర్భర్, అభివృద్ధి చెందిన గ్రామీణ సమాజాల ఆశయానికి అనుగుణంగా , పేదల సంక్షేమానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతిపాదిత ఈ కార్యక్రమంపై కేంద్ర ప్రభుత్వం 95 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయడానికి కట్టుబడి ఉందని చౌహాన్ చెప్పారు. ఈ బిల్లు కేవలం ఉపాధి కల్పనకు మాత్రమే పరిమితం కాకుండా , సమగ్ర గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి అన్నారు.

**NSD**

**BHUTAN NATIONAL DAY**

ఈరోజు భూటాన్ లో 118వ జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, ఆ దేశ ప్రధానమంత్రి షెరింగ్ తోబ్‌గే ఆ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తమ రాజుల దార్శనిక నాయకత్వాన్ని , అలాగే తమ దేశాన్ని ప్రత్యేకంగా నిలబెట్టే ఐక్యత , విలువలను గౌరవించే ఈ వేడుకలో తాను కూడా పాలుపంచుకుంటున్నానని ప్రధానమంత్రి తోబ్‌గే సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. 1907వ సంవత్సరంలో ఇదే రోజున భూటాన్ మొదటి రాజు ఉగ్యెన్ వాంగ్‌చుక్ పట్టాభిషేకం జరిగన సందర్భంగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఘనమైన వేడుకలు , సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకుంటారు. ఈరోజు భూటాన్ జాతీయ దినోత్సవం 'గ్యాల్యాంగ్ డ్యూచెన్' సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఆ దేశ విదేశాంగ మంత్రి లియోన్పో డి ఎన్ ధుంగ్యేల్ కు, భూటాన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

**NCB-CONFERENCE**

రాష్ట్ర యాంటీ-నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సెస్‌తో సమన్వయం , నిఘా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఎంతో అవసరమని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ( NCB) డైరెక్టర్ జనరల్ అనురాగ్ గార్గ్ నొక్కి చెప్పారు. నిన్న న్యూఢిల్లీలో 3వ జోనల్ డైరెక్టర్ల సమావేశం కృత్రిమ మేధస్సు ఆధారిత సామర్థ్యం , జోనల్ పనితీరు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి మీడియా ప్రభావశాలులను గుర్తించడం అవసరమన్నా రు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్ లను లక్ష్యంగా చేసుకోవడం బ్యూరో ప్రధాన ప్రాధాన్యతని ఆయన అన్నారు.

**NSD**

**IMD-WEATHER**

ఈరోజు ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక , తెలంగాణ, పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని వేర్వేరు ప్రదేశాలలో చలి గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్‌లోని పలు ప్రదేశాలలో దట్టమైన పొగమంచు అలుముకుని ఉంటుందని IMD తెలిపింది. పశ్చిమ రాజస్థాన్ , పంజాబ్, ఉత్తరాఖండ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లోని అక్కడక్కడా దట్టమైన పొగమంచు వ్యాపించి ఉండే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలో కూడా ఇలాంటి పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

**CRICKET- IND SA T20I**

ఐదు మ్యాచ్ ల టి20 క్రికెట్ సిరీస్ భాగంగా , భారత్, దక్షిణాఫ్రికాల మధ్య నాలుగో మ్యాచ్ ఈరోజు అటల్ బిహారీ వాజ్ పేయ్ ఏకానా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం *7* గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**NEELAM :: SUSHMAA DP-II**
**17.12.25**

**MODI ETHIOPIA VISIT (EARLY)**

Prime Minister Narendra Modi will address the session of the

parliament of Ethiopia in a short while from now. Prime Minister is on two day visit to the African country.

India and Ethiopia have elevated their historical ties to a strategic partnership, as Prime Minister Narendra Modi held wide-ranging talks with his Ethiopian counterpart, Abiy Ahmed Ali, in Addis Ababa yesterday. The two leaders discussed issues of bilateral and mutual interest. The two countries also signed eight MoUs/agreements, including upgrading ties to 'Strategic Partnership', customs cooperation, establishing a data centre at the Ethiopian Foreign Ministry, UN Peacekeeping training cooperation, debt restructuring under G20, more ICCR scholarships and AI short courses for Ethiopians.

Talking about the outcomes of the bilateral talks Sudhakar Dalela, Secretary of MEA said that the elevation of the bilateral relations to statistic ties is going to give new dimensions to the ages old relations between India and Ethiopia.

**BYTE--**

He further added that India and Ethiopia are particularly keen about association in education and digital public infrastructure sector.

**BYTE**

Prime Minister Narendra Modi was conferred with Ethiopia's highest award 'The Great Honour Nishan of Ethiopia' by his Ethiopian counterpart Dr. Abiy Ahmed Ali. The award was conferred upon Prime Minister Modi in a special ceremony hosted at the Addis International Convention Centre in Addis Ababa the capital of Ethiopia for his exceptional contribution towards strengthening India-Ethiopia partnership and for his visionary leadership as a global statesman.

During the delegation-level talks, Prime Minister Modi said elevating India and Ethiopia relations to a strategic partnership will provide new energy, new momentum and new depth to our ties.

**SUSHIL CHANDRA TIWARI /ADDIS ABABA ETHIOPIA/MAIL/1157HRS**

**NEELAM :: SUSHMAA DP-II 17.12.25**

**PM VISIT OMAN**

India and Oman are celebrating 70 years of diplomatic relations and centuries old personal relations. Prime Minister Narendra Modi's two-day visit to Muscat, Oman, starting from today evening, will further strengthen their ties to work together for more development.

Both the nations condemn terrorism in all its forms and manifestations and are connected with each other to fight this menace. Strategically also both are very crucial to each other.

Speaking to Akakshvani Correspondent in Muscat, the Indian Ambassador to Oman, GV Srinivas said both the countries are tolerant nations and give full respect to all the religions.

**(Ambassador Byte on Terrorism)**

The joint statement during the state visit of Sultan of Oman, Sultan Haitham bin Tarik to India in December 2023, while condemning the terrorism, had also agreed that there cannot be any justification for any act of terror for any reason whatsoever. They had affirmed their commitment to enhancing cooperation to combat this menace. We have more from our correspondent covering the PM's visit to Oman:

**(VC-RAJESH BALI /MUSCAT)**

***Indian Ambassador GV Srinivas said that the strategic element of the collaboration between the three-armed forces of both the Nations - Army, Navy and Air Force is extremely high.***

**(BYTE STRATEGY - AMB. GV SRINIVAS)**

***Meanwhile, the visit of the Prime Minister Narendra Modi to Oman, starting from today evening, would see interactions with the Sultan of Oman on various issues of mutual interest. After landing here, he will be welcomed by the Indian community. The Prime Minister will be meeting with business leaders from both the countries tomorrow and will also interact with the Indian community members living here for the last many generations. This is Rajesh Bali for Akashvani News from Muscat, Oman.<><><>***

**RAJESH BALI /MUSCAT, OMAN/MAIL/1127 HRS.**
**NEELAM DP-I**
**17.12.2025**
**NADDA WISH-PM**

Union Health Minister and Senior BJP leader Jagat Prakash Nadda has congratulated Prime Minister Narendra Modi on being conferred with Ethiopia's highest honour, the 'Great Honour Nishan of Ethiopia'. In a social media post, Mr Nadda said that it is a moment of great honour for 1.4

billion Indians. He added that this 28th international honour reflects the world's trust in Prime Minister Modi’s leadership and highlights India’s rising stature on the world stage. The Minister further noted that the achievement stands as a strong symbol of the enduring friendship and deepening ties between India and Ethiopia.

**PRIYA/1049 HRS**

**NEELAM DP-1 17.12.2025**

**SHAH- PM WISH**

Union Home Minister Amit Shah today congratulated Prime Minister Narendra Modi on being bestowed with Ethiopia’s highest award, the Great Honour Nishan of Ethiopia. In a social media post, Mr Shah highlighted it is the 28th accolade to Prime Minister Modi’s statesmanship by a foreign nation, signifying Bharat's rising stature in global diplomacy. The Minister termed it a moment of pride for every Indian and said that this honour will remain a milestone in the friendship between India and Ethiopia.

**<><>ROHAN/ARZOO/1142 HRS**

**SHUKLA MP-II 17.12.2025**

**BHUTAN NATIONAL DAY**

Prime Minister of Bhutan Tshering Tobgay has greeted people of Bhutan as the country celebrates its 118th National Day. In a social media post, Prime Minister Tobgay said he is joining the celebration which honours the visionary leadership of their Kings and the unity and values that make their country special. This day marks the coronation of the first king of Bhutan, Ugyen Wangchuck, in the year 1907. The day is observed with grand celebrations, cultural programs, and displays of national pride.

**AISHWARYA/NET/0705**

**NEELAM DP-I 17.12.2025**

**JAISHANKAR - BHUTAN**

External Affairs Minister Dr S Jaishankar today extended his wishes to Bhutan's Foreign Minister Lyonpo D N Dhungyel and the people of Bhutan on their National Day, Gyalyong Düchen. In a social media post, Dr Jaishankar noted that India remains committed to the continued development of the special and unique partnership between the two

countries.

**<><>ROHAN/PRIYA/1035 HRS**

**SHUKLA :: AARTI MP-I 17.12.2025**

**VB-G RAM G BILL**

The Viksit Bharat–Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) or VB–G RAM G Bill, 2025, introduced Lok Sabha has proposed a statutory guarantee of 125 days of wage employment annually for rural families. The Bill was introduced by Union Minister for Rural Development and Agriculture & Farmers Welfare Shivraj Singh Chauhan yesterday. Presenting the Bill, he said the government remains committed to the welfare of the poor and the holistic development of villages, in line with Mahatma Gandhi’s vision of self-reliant and developed rural communities. Mr Chouhan said the Centre has committed to spending over 95 thousand crore rupees on the proposed initiative. The minister said the Bill goes beyond employment generation and aims at comprehensive village development. He noted that earlier employment schemes such as the Jawahar Rozgar Yojana existed, but budgetary allocations for rural welfare were often uneven, leaving several panchayats underdeveloped. To address this, the Bill proposes grading of panchayats and allocation of more work to those that are less developed and underperforming.

Referring to MGNREGA, Mr Chauhan said that while the previous UPA government spent 2.13 lakh crore rupees on the scheme, the current government has spent over 8.53 lakh crore rupees on welfare schemes for the poor and has worked to strengthen employment guarantees. He said the new Bill enhances the employment guarantee from 100 days to 125 days, backed by a provision of more than 1.51 lakh crore rupees.

**Agencies/CB/0641**

**SHUKLA MP-I 17.12.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions at isolated places over North Interior Karnataka, Telangana and West Madhya Pradesh today. According to IMD, Dense to very Dense fog conditions are likely to prevail at isolated pockets of Uttar Pradesh and East Madhya Pradesh. dense fog is expected at isolated pockets of West Rajasthan, Punjab, Uttarakhand, Haryana, Chandigarh, Delhi and Himachal Pradesh. Similar conditions are also expected in Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha.

Meanwhile, air quality in Delhi-NCR has shown a marginal improvement but continues to remain in the very poor category. According to the Central Pollution Control Board (CPCB), the average Air Quality Index (AQI) in the national capital stood at 329 as of 7 AM today, improving from the earlier severe levels.

**<><>AMAN/0726**

**NEELAM DP-I 17.12.2025**
**NCB-CONFERENCE**

The Director General of Narcotics Control Bureau (NCB) Anurag Garg has emphasized strengthening coordination and intelligence sharing with State Anti-Narcotics Task Forces and identifying media influencers to create awareness against drug use. Interacting with the zonal directors during NCB's third Zonal Directors' Conference, he said that targeting drug trafficking networks is the bureau's top priority. He underlined stringent action against ghettos, identification of narco-offenders operating from prisons, and persons involved in Hawala of drug money. He also stressed on ensuring quality investigation and prosecution for convictions. The 3rd Zonal Directors' Conference focused on Artificial Intelligence-driven efficiency and zonal performance review. The conference concluded yesterday in New Delhi with a renewed resolve for a Drug Free India.

**PRIYA/1135 HRS**

**JEETENDRA NP-II 16.12.2025**
**CRICKET- IND SA T20I**

In men's cricket, India will face South Africa in the fourth T20 International match of the series at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, in Lucknow tomorrow evening. The match will begin at 7 PM. India, currently leading 2-1 in the five match T20I series and will look to seal the series and take an 3-1 lead against the Proteas.The fifth and final match is scheduled at the Narendra Modi Stadium in Ahmedabad on Friday. Meanwhile, Indian all-rounder Axar Patel was ruled out of the remaining two T20I matches of the five-match series against South Africa due to illness, the Board of Control for Cricket in India (BCCI) said yesterday. The BCCI said in its statement that the star all-rounder will be with the Indian side in Lucknow and that Patel will undergo

further medical assessment. In place of Axar Patel, the BCCI Men's Selection Committee named Shahbaz Ahmed as his replacement for the remaining T20I matches against South Africa in Lucknow and Ahmedabad.
NET/2242HRS